కార్మిక హక్కుల సాధనకు పోరాడాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర - గజపతినగరం: గజపతినగరంలో సోమవారం సీపీఐ, ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంత వర్షం పడిన లెక్క చేయకుండా కార్మికులు, కర్షకులు కదం తొక్కారు. తొలుత పార్టీ కార్యాలయం ఆవరణలో ఏఐటీయూసీ జెండాను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బెల్లాన శ్రీను లాంఛనంగా పతాకావిష్కరణ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు చేసి 44 కార్మిక చట్టాలను తీసుకువస్తే బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. కార్మికులంతా ఐక్యంగా పాత కార్మిక చట్టాల సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికుల కుటుంబాలకు అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. స్థానిక వినాయక కోవెల నుండి గ్రామంలో కార్మికులకు, కర్షకులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు గేదెల రామునాయుడు, సీపీఐ ఏరియా కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, బండపల్లి మండల నాయకులు బగ్గ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు సాధించాకే విమానాశ్రయ శంకుస్థాపన

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - భోగాపురం: విమానాశ్రయ నిర్మాణానికి కోర్టు కేసులు తొలగి అన్ని అనుమతులు సాధించిన తరువాతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మే 3న శంకుస్థాపన చేస్తున్నారని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ మే 3న జరిగే శంకుస్థాపన ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. గత ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి ఏ అనుమతులు లేకుండా నిర్వాసితులకు పరిహార ప్యాకేజి కానీ, ఇళ్ల స్థలాలు కానీ ఇవ్వకుండా ఎన్నికలు 2 నెలలు సమయం ఉండగా చంద్రబాబు బూటకపు శంకుస్థాపన చేసేశాడని ఎద్దేవా చేసారు. అలాగే గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి 15000 ఎకరాలు రైతులు నుంచి లాక్కుందామని చంద్రబాబు ప్రయత్నించారని, అప్పటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి జగన్ ఇక్కడకు వచ్చి ప్రపంచంలో ఎక్కడ 2500 ఎకరాలకు మించి గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలు లేవని పోరాటంతో 2700 ఎకరాలకు

కుదించారని గుర్తు చేశారు. శంకుస్థాపన చేసిన 10 రోజులలోనే జీఎమ్మార్ సంస్థ పనులు ప్రారంభించి 3 సంవత్సరాలలో విమానాశ్రయ నిర్మాణం పూర్తిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈసీ సభ్యులు కాకర్లపూడి శ్రీనివాసరాజు, మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, వడాల భాను ప్రకాష్, బైరెడ్డి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఐక్యత, పోరాట చిహ్నమే..మే డే

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట: కార్మికుల ఐక్యత, పోరాటాల చిహ్నమే మేడే పండుగ అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు అన్నారు. మేడే సందర్భంగా ఎస్.కోట సీపీఐ కార్యాలయం ఆవరణలో, ధర్మవరం జంక్షన్ వద్ద ఏఐటీయూసీ జెండాలను కామేశ్వరరావు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లా డుతూ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారని, దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్లో చాలామంది ప్రదర్శన నిర్వహించారని, ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారన్నారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చేపట్టారన్నారు. 1890, మే 1న బ్రిటన్లోని హైడ్ పార్క్ చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారని, రోజులో కేవలం 8 గంటలు మాత్రమే పనివేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు, మండల కార్యదర్శి మోపాడ మధు, నాయకులు వాడపల్లి గోపి, నిమ్మకాయల అప్పలరాజు, మోటార్ లగేజీ ఆటో యూనియన్ సతీష్, సురేష్, ముఠా కళాసీ యూనియన్ నేతలు సత్తిబాబు, అప్పారావు, అప్పలనాయుడు, ఎర్ర అప్పారావు, రామకృష్ణ, సివిల్ సప్లయిస్ యూనియన్ మేస్త్రి జె.రామకృష్ణ, గ్యాస్ యూనియన్ నుండి రాజు, శ్రీను, మురళి, మోటారు యూనియన్ కార్మిక నేతలు మెడిశెట్టి గంగాధర్, సరిపల్లి రాంబాబు, పైడిరాజు తదితరులు

పాల్గొన్నారు. అలాగే ధర్మవరం గ్రామ జంక్షన్ వద్ద ఏఐటీయూసీ ఆటో యూనియన్ జెండాను పి.కామేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో యూనియన్ ధర్మవరం అధ్యక్షుడు తొత్తడి అయ్యాంనాయుడు, కార్యదర్శి దొసూరి దాలిబాబు, అల్లు శివాల గణేష్ తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

పీఏఎఫ్ ప్యాకేజీ ద్వారా రూ.77 కోట్లు మంజూరు

విశాలాంధ్ర - నెల్లిమర్ల: తారకరామ ప్రాజెక్టు నిర్వాసిత గ్రామం సారిపల్లికి పిఎఎఫ్ ప్యాకేజీ ద్వారా ప్రభుత్వం రూ.77 కోట్లు మంజూరు చేసిందని నిర్వాసితులు సారిపల్లి గురునాథ్ వెల్లడించారు. నెల్లిమర్ల మండలం సారిపల్లిలో సోమవారం ఉపాధి హామీ వేతనదారులతో సమా వేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో 1400 కుటుంబాలకు రూ.5.5 లక్షలు చొప్పున రూ.77 కోట్లు ప్రభుత్వం నిర్వాసితులకు వన్ టైం సెటిల్ మెంట్ ద్వారా చెల్లించనున్నట్లు చెప్పారు. అర్హులందరికీ పిఎఎఫ్ ప్యాకేజీ అందించ నున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణరావు, నాయకులు నడిపేన ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవత పండగలో ఎంపీ బెల్లాన

విశాలాంధ్ర - చీపురుపల్లి: పట్టణంలోని జి.అగ్రహారం, రిక్షా కాలని, కొత్త అగ్రహారం, మెట్టకాలని గ్రామ దేవత పండగలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎంపీ బెల్లాన, సతీమణి బెల్లాన శ్రీదేవిలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సర్పంచ్ ప్రతినిధి మంగళగిరి శ్రీనువాసరావు, జిల్లా టెలికాం బోర్డ్ సభ్యులు ఇప్పిలి తిరుమల, పార్టీ నాయకులు కోసిరెడ్డి రమణ, ముల్లు పైడిరాజు, మజ్జి శంకర్, బలగ రమేష్, మహంతి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర - తెర్లాం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండల ప్రజలు వ్యయ ప్రయాసలకు గురికాకుండా జిల్లా హెడ్ క్వార్టర్‌కు వెళ్లకుండా మండల పరిధిలో గల గ్రీవెన్సులో సత్వరమే పరిష్కరించ బడుతుందని తెలియజేశారు. ఆర్థికేతర వినతులు వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

వాడవాడలా మే డే వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సీపీఐ, ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో జిల్లా పార్టీ కార్యాలయం మర్చి నగర్ (బుచ్చెన్న కోనేరు) శాఖలో 3 చోట్ల, బలిజివీధి శాఖలో 2 చోట్ల, శాంతినగర్ శాఖలో ఒక చోట, విజయనగరం కాల్ గ్యాస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్.వి.ఆర్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర

ఒక చోట, విజయనగరం పి.డబ్ల్యూ మార్కెట్ ఎంప్లాయిస్ అండ్ ముఠా వర్కర్స్ యూనియన్ శాఖలో 5 చోట్ల, ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో ఫ్లోర్ మిల్లు దగ్గర ఒక చోట, పార్టీ జిల్లా కార్యాలయం మేడ మీద, మహారాజా, ఘోషా ఆసుపత్రి దగ్గర మొత్తం 16 చోట్ల జరిగిన మే డే వేడుకల్లో సీపీఐ, ఏఐటీయూసీ జెండాలను ఎగురవేశారు. బుగత అశోక్ మాట్లాడుతూ దేశ సంపద సృష్టికర్తలు కార్మికులకు, దేశప్రజలకు అన్నం పెడుతున్న కర్షకులకి 137వ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అప్పట్లో దారుణ చర్యల నేపథ్యంలో కార్మికులలో క్రమక్రమంగా తిరుగుబాటు

మొదలైందన్నారు. పనిగంటలు తగ్గించాలని, న్యాయబద్ధంగా వేతనాలు చెల్లించాలని, కర్మాగారాలలో కనీస వసతులు కల్పించాలని కోరుతూ కార్మిక వర్గం విప్లవ శంఖం పూరించిందన్నారు. ఆ పోరాట జ్వాలలు బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీ దేశాలకు, అమెరికాలోని మిగతా ప్రాంతాలకు వ్యాపించాయని అశోక్ తెలిపారు. దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను, కార్మిక హక్కులను రక్షించుకునేందుకు చికాగో నగర పోరాటాన్ని స్మరించుకుంటూ నేడు బీజేపీ అవలంబిస్తున్న ఆర్థిక, సామాజిక దోపిడీ విధానాలపై పోరాటాలు కొనసాగించాలని బుగత అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.రంగరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుగత పావని, పార్టీ శాఖా కార్యదర్శులు, యూనియన్ నాయకులు పి.మనోహర్, కె.సూర్యనారాయణ, ఎన్.పాపునాయుడు, ఎం.చిన్న, పి.శ్రీను, సి.హెచ్.శ్రీను, డి.కృష్ణ, దేవుడు, మురళి, సురేష్, అప్పరుబోతు జగన్నాథం, చిల్లా చిట్టిబాబు, పొందూరు అప్పలరాజు, పొందూరు రాంబాబు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బూర వాసు, వద్దాది కొండలరావు కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించుకుంటే ఉద్యమాలు తప్పవని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.రంగరాజు తెలిపారు. సోమవారం 137వ మేడే వేడుకలను సోమవారం నిర్వహించారు. ముందుగా క్రాప్ డ్రైవర్ల సంఘం, మ్యాక్సీ క్యాబ్ యూనియన్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాల వద్ద జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్.రంగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. దీనిలో భాగంగానే మోడీ ప్రభుత్వం తీసుకు

వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు అన్నారు. ఇక మున్సిపల్ కార్మికులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దౌర్భాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జె.కామేష్, దల్లై శీను, తుపాకుల శ్రీను, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడ: గంట్యాడ మండలం నరవ గ్రామంలో సోమవారం సీపీఐ మండల పార్టీ కార్యదర్శి కాళ్ల కృష్ణ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మేడే విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన బాధ్యత అందరికీ ఉందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు హరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పోరాటాలు వర్ధిల్లాలి అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆదినారాయణ, బి.నర సయ్య, బొగత శ్రీను, ఎన్.బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: ఏపీ సివిల్ సప్లైస్ హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు ముల్లు నరసింహులు, జట్టు మేస్త్రీలు పొందూరు గోపి, దాసరి నారాయణరావు, మెండి నర్సింహులు ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముల్లు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హమాలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అనుబంధ సంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ మునకాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. సీనియర్ న్యాయవాది, సీపీఐ నియోజకవర్గ ఇన్చార్జ్ కందాపు ప్రసాదరావు జెండాను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ మునకాల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తోందన్నారు. కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జేసి రాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఈఈను కలిసిన వై.కొత్తగూడ గిరిజనులు

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఈఈ, రాష్ట్ర జన విజ్ఞానవేదిక కీలకనేత డాక్టరు ఎంవీఆర్ కృష్ణాజీని కురుపాం మండ లంలోని గుజ్జువాయి గ్రామపంచాయతీ పరిధిలోని వై.కొత్తగూడ గ్రామానికి చెందిన గిరిజన యువతీ యువకులు కలిసి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మూఢనమ్మకాలను విడనాడి శాస్త్రీయ దృక్పథం కలిగిన ఆలోచనలు చేయాలని కోరారు. జనవిజ్ఞాన వేదిక లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈ, జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ఎం.రత్న కుమార్, కొండగొర్రి చిన్నారావు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించాలి

విశాలాంధ్ర - కొమరాడ/బెలగాం: జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి జ్వర నిర్ధారణ పరీక్షలు చేసి మందులను గ్రామాల్లో, హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డా. టి.జగన్మోహన రావు సూచించారు. ఈ మేరకు ఆయన సోమవారం కళ్ళికోట, గుణానుపురం, విక్రాంపురం గ్రామాలను సందర్శించారు. హెల్త్ వెల్నెస్ కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులు, మందులు, పరీక్షా పరికరాలను పరిశీలించి వాటి వినియోగంపై ఆరా తీశారు. ప్రతి రోజూ వెల్నెస్ కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఓపీ నిర్వహించి రోగుల వివరాలను రికార్డుల్లో పక్కగా నమోదు చేయాలని, ఎవరైనా జ్వర లక్షణాలతో ఉంటే వెంటనే పరీక్షలు జరిపి అవసరమైన మందులు ఇవ్వాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని హితవు పలికారు. గ్రామాల్లో జ్వర లక్షణాలున్న వారిని గుర్తించి వెంటనే తగు వైద్యం అందజేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జయగౌడ్, ఎంఎల్‌హెచ్‌పి (సిహెచ్ఒ)లు అనూష, నరేంద్ర, వర్షిణి, ఏఎన్ఎంలు లక్ష్మి, శ్రావణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్పీ ఆధ్వర్యంలో స్పందన ఫిర్యాదుల స్వీకరణ

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు విచ్చేసి సమస్యలను స్వయంగా జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఆయన క్షుణ్ణంగా విని ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. 12 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ స్పందన కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఎస్వి ప్రభాకర్, డి.సి.ఆర్.బి, ఎస్ఐ. పి.దినకర్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం పోరాడుదాం

విశాలాంధ్ర - సాలూరు రూరల్: పట్టణంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు సిద్ధాబత్తుల రామచంద్రరావు ఆధ్వర్యంలో 137వ ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బోసుబొమ్మ కూడలిలో ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అరుణ పతాకాన్ని ఎగుర వేశారు. కార్మికవర్గం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుతూ హక్కుల కోసం అడుగుతున్నారంటే అది కేవలం చికాగో మృతవీరుల త్యాగ ఫలితమేనని చెప్పారు. మేడే స్ఫూర్తితో కార్మికులు హక్కుల సాధన కోసం మళ్లీ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం హమాలీ, ఆటో, లారీ వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ, రిక్షా కార్మికులతో కలసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు శంకర్రావు, సంతోష్, గొర్లి రమేష్, కరణం శంకర్రావులు పాల్గొన్నారు.

కురుపాం: కార్మిక, కర్షక ఉద్యోగుల ఐక్య పోరాటాలు నడపాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న అన్నారు. కురుపాంలో సిపిఐ పార్టీ కార్యాలయం ముందు కార్యకర్తల సందడి మధ్య పార్టీ కార్యవర్గ సభ్యులు లింగరాజు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జీవన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం రాబోయే రోజుల్లో ఎంతైనా ఉందన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, జిల్లా సమితి సభ్యులు పువ్వుల ప్రసాద్, మోహనరావు, సింగన్న, వాసు తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట: సీతంపేట మండల కేంద్రంలో గల ఏపీ పౌరసరఫరాల కళాసి యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో మేడే దినోత్సవ వేడుకలను నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగ మన్మధరావు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామికులకు పనిగంటలకు తగ్గ వేతనాన్ని యాజమాన్యాలు ఇచ్చే విధంగా ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళాసీ యూనియన్ నాయకులు చంద్ర వాసు, దిలీప్ కుమార్, కాంతారావు, మోహనరావు, లవ రాజు, రాజారావు, మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్: కార్మికుల హక్కులను కాలరాసే ప్రభుత్వ విధానాలను కార్మికులందరూ వ్యతిరేకించాలని, ఐక్యంగా మరో విముక్తి పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, జిల్లా సమితి సభ్యులు బిటి నాయుడు పిలుపునిచ్చారు. 137వ మేడే కార్యక్రమం సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయం ప్రాంగణంలో కార్మిక జెండా ఎగరవేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మికులంతా ఐక్యం కావాలని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం ఐక్యం కాకుండా చూడడానికి మతతత్వాన్ని నూరిపోస్తుందని, మత సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేస్తుందని, మైనార్టీ మతస్తులపై దాడులకు పురికొల్పుతోందని ఇది చాలా దుర్మార్గమైన విధానమన్నారు. సీపీఎం అనుబంధ సంఘమైన సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు మే డే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, సీఐటీయూ నాయకులు బి. సూరిబాబు, బంటు దాసు, ఐద్వా నాయకులు రెడ్డి శ్రీదేవి, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ వర్కర్స్ అండ్ యూనియన్, రైసు మిల్లు, ఆటో, తోపుడు బళ్ళు, భవన నిర్మాణ, ఆర్టీసి కళాసీ, లగేజ్ ఆటో, స్కీమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్.శంకరావు, సీహెచ్ సింహాచలం, ఎం.శ్రీను, జి.కృష్ణ, పి. లక్ష్మణ, భానుమూర్తి, అప్పలనాయుడు, యుగంధర్, తఫుర్, సింహాచలం, బలరాం, ఎస్.చిన్న, శ్రీను, తిరుపతిరావు, ఆర్.శ్రీను, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, గౌరిమణి, కె.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కురుపాంలో సబ్ కలెక్టర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - కురుపాం: పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ కురుపాంలో సుడిగాలి పర్యటన చేపట్టి పలు అంశాలపై పరిశీలించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు - నేడు పనులు పరిశీలించి నాణ్యత ప్రమాణాలు చూసి పలు సూచనలు చేశారు. సాయంత్రం పెట్రోల్ బంక్ కోసం కేటా యించిన సర్వే నంబరు 30లో గిరిజన తెగల శ్మశానం ఉండటంతో సమస్య మొదలైంది స్థల పరిశీలన రికార్డులను పరిశీలించి శ్మశానవాటిక స్థలాన్ని మినహాయింపు చేసి మిగిలిన స్థలాన్ని పెట్రోల్ బంక్‌కు 35 సెంట్లు కేటాయింపు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, సర్పంచ్ సుజాత, నాయకులు నాగేశ్వరరావు, కృష్ణ, నర్సింహులు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం: కార్మికులంతా చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.దామోదరరావు అన్నారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి.యజ్ఞ నారాయణ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కె.రామకృష్ణ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీనియర్ న్యాయవాది టి.జోగారావు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరిపె శ్రీనివాసరావుతో పాటు పలువురు కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద హమాలీలు కార్మిక జెండా ఎగురవేసి మేడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్. దుర్గాప్రసాద్, రాగోలు పకీరు, పోరాన శ్రీను, చుక్క రామారావు, వంశీ వెంకటరమణ, రామకృష్ణ, కంచయ్య జగదీష్, దుర్గారావు, లక్ష్మణ, సన్నిబాబు, మురళి తదితరులు పాల్గొన్నారు. వైయస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే పతాకావిష్కరణ స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పివి రమణ పాల్గొన్నారు. సీపీఐ ఎంఎల్ (లిబరేషన్) పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సంఘం, పట్టణ నాయకులు అజ్జవరపు దామోదరరావు ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పద్మ, జి.తిరుపతిరావు, ఎ.రాములమ్మ, లక్ష్మి, జ్యోతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కొఠియా గ్రామాలలో డిప్యూటీ సీఎం రాజన్నదొర పర్యటన

విశాలాంధ్ర - సాలూరు రూరల్: వివాదాస్పద ఏఓబీ సరిహద్దు కొఠియా గ్రామాలలో డిప్యూటీ సీఎం రాజన్నదొర పర్యటించారు. సోమవారం ఎంపీడీఓ జి.పార్వతి ఆధ్వర్యంలో పగులు చెన్నూరు, పట్టుచెన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వలన గిరిశిఖర గ్రామాల ప్రజలకు ఏ మేరకు లబ్ధి చేకూరుతుందో ప్రతీ గడపకు వెళ్లి స్థానిక గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఒడిషా విలేకరులతో మాట్లాడుతూ స్టేటస్కో అమలులో ఉన్నందున ఇప్పటివరకు ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ఇటీవల ఒడిషా అధికారులు దూకుడుగా వ్యవహరించి ఎపి ప్రభుత్వ ఫలాలు పూర్తి

స్థాయిలో స్థానిక గిరిజనులకు అందనివ్వకుండా అడ్డు పడుతున్నారన్నారు. ఈ విధానం సరికాదని సూచించారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్నేహ పూర్వక వాతావరణంలో చర్చలు జరిపి కీలక సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి, ఎంఎంసీ చైర్ పర్సన్ దండి అనంతకుమారి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దండి శ్రీనివాసరావు, గిరిజన నాయకులు కొండపల్లి సింహాచలం, చోడిపల్లి బీసు తదితరులు పాల్గొన్నారు.

వర్షంలోనూ మే డే భారీ ర్యాలీ...

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ తెలిపారు. 137వ మే డే వేడుకలను సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భారీ లెక్కచేయకుండా కార్మికులంతా స్థానిక పిడబ్ల్యుడి మార్కెట్ ఎంప్లాయిస్ అండ్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పిడబ్ల్యుడి మార్కెట్ వద్ద నుండి కర్రలు మార్కెట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా 137 మేడే శుభాకాంక్షలు కార్మికులకు తెలిపారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, ఎనిమిది గంటల హక్కుని రక్షించుకుంటామన్నారు. యజమానుల దగ్గర బానిసలుగా చేయడానికి మోడీకి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారుకుంటే రానున్న కాలంలో భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బూర వాసు, పిడబ్ల్యుడి మార్కెట్ ఎంప్లాయిస్ అండ్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పి.మనోహర్, కె.సూర్యనారాయణ, ఎస్.పాపి నాయుడు, ఎం.చిన్న, పి.శ్రీను, అప్పరబోతు జగన్నాథం, పొందూరు అప్పలరాజు, పొందూరు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ హబ్ ఏర్పాటుతో నిరుద్యోగ నిర్మూలన

ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: రాష్ట్రంలో ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఇంజనీరింగ్ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థుల్లో ఉద్యోగ సంపాదనకు అవసరం అయిన నైపుణ్యతా శక్తిని పెంపొందించేందుకు ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక స్కిల్ డెవలప్మెంట్ హబ్ ను స్థాపించడమే కాకుండా ప్రతి నియోజకవర్గ కేంద్రానికి ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులలో నైపుణ్యతా ప్రమాణాలను పెంపొందించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏం.అర్ నగరం పాలిటెక్నికల్ కాలేజీలో ఉద్యోగ విజయోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల బంగారు భవితకు వేళ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ

విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి ప్రతీ ఒక్కరికీ అతున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విలియమ్స్ క్యారీ, గ్రామ సర్పంచ్ వై త్రినాథ నాయుడు, బిఎస్ఎన్ఎల్ ఏజీఏం సురేష్ కుమార్, ఎస్డిఈ దామోదర్రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, విద్యార్థులు, తల్లీ దండ్రులు పాల్గొన్నారు.

పిల్లలు స్థిరపడినప్పుడే తల్లిదండ్రులకు ఆనందం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారని.. వారు ప్రయోజకులై అనుకున్న లక్ష్యాలను అందుకున్న తర్వాతే ఆనందపడతారని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. స్థానిక ఫూల్‌బాగ్‌లోని ఎంఆర్ఏజీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా పూర్తి చేసుకున్న 50 మంది విద్యార్థులు వివిధ సంస్థలు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి నియామక పత్రాలను కళాశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కోలగట్ల ముఖ్య అతిథిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలకు తగ్గట్లుగా ప్రభుత్వ కళాశాలల్లో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. చదువుకున్న పిల్లలు ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న ఉద్దేశంతోనే విద్యకు ఈ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. జేఎన్‌టీయూ తోపాటు.. వైద్యకళాశాల, గిరిజన విశ్వవిద్యాలయం వంటివి రావడం వల్ల ఉన్నత చదువులు జిల్లా విద్యార్థులకు అందుతాయన్నారు. డిప్లమా పూర్తయిన వెంటనే, 19 ఏళ్లకే ఉద్యోగం సాధించడం గొప్ప విషయమని ప్రశంసించారు. కార్యక్రమంలో సాంకేతిక విద్య జాయింట్ సెక్రటరీ జానకిరామయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఆశా రమణి, శిక్షణ-ప్లేస్‌మెంట్ అధికారి సీవీ రమణమూర్తి, స్టూడెంట్ అడ్వయిజర్ ఎస్‌వీ రమణ, కార్పొరేటర్ బి.ఆనంద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేద క్షత్రియ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటాం

శ్రీ విజయరామ గజపతి క్షత్రియ సేవా సమితి

విశాలాంధ్ర - భోగాపురం: పేద క్షత్రియ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటామని శ్రీ విజయ రామ గజపతి క్షత్రియ సేవా సమితి జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయించింది. భోగాపురం గ్రామంలోని కంచేరు సమీపంలో ఉన్న కాకర్లపూడి శ్రీనివాస రాజుకు చెందిన ఆనంద రూపం అతిథి గృహంలో ఆదివారం సాయంత్రం సమావేశం జరిగింది. సేవాసమితి ముఖ్య సలహాదారు కాకర్లపూడి శ్రీనివాసరాజు, అధ్యక్షులు నల్లపురాజు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పేద క్షత్రియ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటామని అన్నారు. ముఖ్యంగా వైద్య పరంగా ఆర్థిక సహాయం, విద్యార్థులకు ఉపకార వేతనాలు, వివాహాలకు ఆర్థికపరమైన సహాయం అందజేస్తామని తెలిపారు. ఇటీవలి మృతి

చెందిన విజయనగరం జిల్లా క్షత్రియ సేవా సమితి అధ్యక్షులు దంతులూరి సింగుబాబు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సేవా సమితి సభ్యులు దంతులూరి సూర్యనారాయణ రాజు, పాకలపాటి రామభద్ర రాజు, కాకర్లపూడి నారాయణమూర్తి రాజు, దంతులూరి రావాడ బాబు, వాసుదేవ వర్మ పాల్గొన్నారు.

రక్తదానంలో జాతీయస్థాయి గుర్తింపు హర్షణీయం

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్: రక్తదానం చేయడంలో జిల్లాకు చెందిన వ్యక్తికి జాతీయస్థాయి గుర్తింపు తీసుకురావడం హర్షణీయమని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ వాయు సైనికుడు, ఉపాధ్యాయులు బొడ్డేపల్లి రామకృష్ణారావు 175వ సారి రక్తదానం చేసి జాతీయస్థాయిలో పేరుతెచ్చుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం రక్తదాత బొడ్డేపల్లి రామకృష్ణారావు మాస్టారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో హెరాల్ బ్లడ్ రికార్డ్లో 174వ సారి జమ్మూకి చెందిన మహమ్మద్ హుస్సేన్ ఖాన్ అనే వ్యక్తి ఇచ్చినట్లు గూగుల్లో చూపిస్తుందని, దాని ఆధారంగా 175వ సారి తాను రక్తదానం చేసి జాతీయస్థాయి రికార్డు నెలకొల్పినట్లు చెప్పారు. జిల్లాలో ఉన్న అన్ని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రామకృష్ణ మాస్టారును అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు అవనాపు విక్రమ్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి మజ్జి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రోడ్లను మరమ్మతులు చేయండి



విశాలాంధ్ర - సీతానగరం: మండల కేంద్రంలోని పెదబోగిలి మేజర్ పంచాయతీలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేయడం తప్ప పరిష్కారం చేసే పరిస్థితి కనిపించలేదు. వర్షం పడితే నీటితో నిండి ఇబ్బందులు ఉండగా, సాదారణ పరిస్థితుల్లో గోతులవల్ల ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మాకు సంబంధం లేదు మాకు సంబంధం లేదని ఆర్ అండ్ బి,పంచాయతీ రాజ్ అధికారులు కాలయాపన చేయడం తప్ప పనులు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. వచ్చేవారం భోగితల్లి పండుగని పురస్కరించుకొని ఇప్పటికైనా అటు ఆర్ అండ్ బి అధికారులు లేదా ఇటు పంచాయతీఅధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గోతులమయమైన పెదబోగిలి మేజర్ పంచాయతీలోని సీతానగరంలో ప్రధానరహదారి దుస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రెండు రోజుల్లో రోడ్డుపై ఉండే గుంతలు మరమ్మత్తులు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే జోగారావు చెప్పినట్లు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు సురేష్, ఆర్వీ కిషోర్‌లు తెలిపారు. పండుగనాటికి రోడ్ల మరమ్మత్తులు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించినట్లు వారు తెలిపారు.

నేడు సమ్మర్ క్రాష్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - వేపాడ: వేసవి నీటి ఎద్దడి నివారణకై మంగళవారం సమ్మర్ క్రాష్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి కూర్మనాద్ పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవంతుడు (సతీష్) చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని కావున వివిధ హోదాలో ఉన్న చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, ఆయా గ్రామాల సర్పంచులు హాజరుకావాలని ఆయన కోరారు.

వైభవంగా పైడితల్లి దేవర ఉత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి దేవరా మహోత్సవం సోమవారం వనంగుడిలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఇఓ, సహాయ కమిషనర్ కెఎస్.సుధారాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ పూజారి బంటుపల్లి వెంకట్రావు ఆలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు స్నపనం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణ గావించి ఉత్సవ విగ్రహంతో ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణలు చేసి ప్రత్యేక రథంపై తిరువీధోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ఆలయపూజారి, వేదపండితులు, దేవస్థానం పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

3న టెక్ బి సెలక్షన్ డ్రైవ్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: నైపుణ్యాభివృద్ధి సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో టెక్ బీ ప్రోగ్రాంకు సెలక్షన్ డ్రైవ్ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి యు.సాయి కుమార్, డివిఈఓ మంజుల వీణ తెలిపారు. ఇంటర్మీడియట్ 2021-22లో 60 శాతం, 2022-2023లో 75 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు ఈ యొక్క డ్రైవ్‌కి అర్హులన్నారు. ఈనెల 3వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుండి పార్వతీపురం శ్రీ వెంకటేశ్వర గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నందు ఆన్‌లైన్‌లో పరీక్ష ఉంటుందన్నారు. ఈ డ్రైవ్ కు హెచ్.సి.ఎల్ టెక్నాలజీ ప్రతినిధులు హాజరయ్యి అర్హత కలిగిన వారిని కంపెనీలో ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు.మరిన్ని వివరాలకు 9182398325 నంబరును సంప్రదించాలని తెలిపారు.

వైభవంగా సత్యనారాయణ స్వామి కళ్యాణం

విశాలాంధ్ర - శృంగవరపుకోట: ఏకాదశిని పురస్కరించుకుని ఎస్.కోట దేవిగుడి జంక్షన్ వద్దగల శ్రీ లక్ష్మిగణపతి సహిత వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, రమాసత్యనారాయణ స్వామి వారి ఆలయంలో శ్రీరమాసహిత వీరవెంకట సత్యనారాయణస్వామి వారి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధారాజు దంపతులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, నాయకులు జె.వి.ఎస్.ప్రసాద్ దంపతులు, కర్నాట స్వామినాయుడు దంపతులు, వార్డు సభ్యుడు అదారి సూరిబాబు, నాయకులు మజ్జి గంగరాజు, సూరి అప్పారావు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని ఎంపీడీఓ సందర్శన

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని సింగరాయి సచివాలయంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి కూర్మనాథ్ పట్నాయక్ సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం పింఛన్ల పంపిణీని అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బంది, వాలంటీర్ల హాజరు పట్టికను పరిశీలించి సంక్షేమ పథకాలు అమలు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి టి.కన్నం నాయుడు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ఉన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన మన్యం బాలిక

విశాలాంధ్ర - కురుపాం: తూర్పు మన్యంలో మొండెంఖల్‌కి చెందిన విద్యార్థిని జెఈఈ మెయిన్స్ లో తన సత్తా చాటింది.

శనివారం ప్రకటించిన జేఈఈ మెయిన్ ఫలితాలలో కురుపాం మండలం మొండేంఖల్లు గ్రామానికి చెందిన గౌడు చరిష్మ జేఈఈ మెయిన్స్‌లో 99.91 పర్సంటేజ్ సాధించి ఓపెన్‌లో ఆల్ ఇండియా 1060వ ర్యాంక్, రిజర్వేషన్ ఆల్ ఇండియాలో 6వ ర్యాంక్ సాధించి ఐఐటీలో కంప్యూటర్ చదవాలన్నదే లక్ష్యంగా చెబుతున్నారు. తండ్రి చంద్రశేఖర్ ఉపాధ్యాయునిగా పని చేస్తుండగా తల్లి గృహిణి.

తాగునీరు సక్రమంగా అందించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం: పార్వతీపురం పురపాలక సంఘంలో త్రాగునీరు సక్రమంగా సరఫరా చేయాలని కోరుతూ టీడీపీ నాయకులు జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం స్పందనా కార్యక్రమాన్ని పురస్కరించుకొని టీడీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద కూర్చొని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జి.రవికుమార్, దొగ్గ మోహన్, గౌరునాయుడు, ప్రదీప్, కొల్లి తిరుపతిరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు ఈకేవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర - కురుపాం: ఉప ఖజానా కార్యాలయం ద్వారా పింఛన్ పొందుతున్న పెన్షన్‌దారులు అందరూ తక్షణమే ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని ఉప ఖజానా అధికారి కె.శంకర్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఇంతవరకు ఈకేవైసీ పూర్తి చేసుకోలేనటువంటి వారి కోసం ఈ నెల 3,4,5 తేదీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని కురుపాం మండలానికి చెందినవారు కురుపాం ఉపకజాన కార్యాలయం వద్ద, గుమ్మ లక్ష్మీపురం మండలానికి చెందినవారు బిఎస్సార్ కళ్యాణ మండపం వద్ద, జియ్యంవలస మండలానికి చెందిన వారు జియ్యంవలస ఎంపీడీవో కార్యాలయం వద్దకు తమయొక్క సిఎఫ్ ఎం ఎస్ ఐ డి, పి పి ఓ కాపీ , బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్ నెంబర్ లింక్ అయిన మొబైల్ తీసుకుని వెళ్లి చేయించుకోవాలని తెలిపారు.

ఘనంగా మే డే వేడుకలు

విశాలాంధ్ర -వంగర: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం "మే డే" వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం వంగర మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో పతా కాన్ని ఆవిష్కరించారు. విజయనగరం జిల్లా సిఐటియు సీని యర్ నాయకులు తమ్మినేని సూర్యనారాయణ జెండా ఆవిష్క రించారు. మే డే స్ఫూర్తితో కార్మిక, కర్షక వర్గమంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మజ్జి గణపతి, ప్రజాశక్తి విలేఖరి డి.రాంబాబు, సిఐటియు నాయకులు విశ్వనాథం త్రినాధరావు, రూపవతి, కుమారి, మరియమ్మ పాల్గొన్నారు.

దత్తిరాజేరు: మే డే సందర్భంగా సోమవారం దత్తిరాజేరు తహసీల్దార్ కార్యాలయం, కోమటిపల్లి ఆటో స్టాండ్ వద్ద జిల్లా కమిటీ సభ్యులు పి.జ్యోతి, ఆటో యూనియన్ నాయకులు బి. అప్పలనాయుడు జెండా ఆవిష్కరణ చేసారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి మాట్లాడుతూ 8 గంటల పని దినం కోసం ప్రపంచవ్యాప్తంగా జరిగిన పోరాటాల ఫలితమే కార్మికుల హక్కులు సాధించబడ్డాయన్నారు. బీజేపీ కార్మిక హక్కుల హరించే విధంగా కార్మిక కోడ్లు తెచ్చిందన్నారు. మేడే స్ఫూర్తితో దేశభక్తి యుతంగా పోరాటాలు కొనసాగించాలని హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పద్మ, అధ్యక్షులు మూర్తి, నూకరాజు, లక్ష్మి, ఎస్.గౌరీశ్వరి, సూర్యనారాయణ, గౌరీ శంకర్ రాము, నాగరాజు, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: ప్రగతిశీల కార్మిక సమైక్య అధ్యక్ష కార్యదర్శులు తమటాల అప్పలనాయుడు రాయితీ సత్యం ల ఆధ్వర్యంలో పట్టణం కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ కామ్రేడ్ బొత్స కన్నమ నాయుడు చేతుల మీదగా మేడే జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రజా కళామండలి రాష్ట్ర బాధ్యులు తూములు సింహాచలం బృందం చే కార్మికులను ఉద్దేశించి విప్లవ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకటరమణ, నల్లి తవిటి నాయుడు, లెంక ఎర్రం నాయుడు, ఈశ్వరరావు, ప్రజాకళా మండలి గాయకులు బంగారి కాటం, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

సీతానగరం: స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధంకావాలని సిఐటియు సీతానగరం మండల కమిటీ నాయకులు తెలిపారు. సోమవారం మేడే వేడుకలను భవన నిర్మాణ రంగం కార్మికులు, స్కీం వర్కర్లు ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రంకిరెడ్డి శంకరరావు మేడే పతాకావిష్కరణ చేశారు. మేడే కార్యక్రమ ఉద్దేశంను సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, అంగన్వాడి జిల్లా కార్యదర్శి గంటజ్యోతి వివరించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శనపతి కృష్ణ, తోలాపు రమేష్, ఎండిఎం జిల్లా కార్యదర్శి వై.శాంతికుమారి, స్కీం వర్కర్లు పాల్గొన్నారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సీతానగరం, కాసాపేటలలో మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి ఈశ్వరరావు, లక్షుము నాయుడు, రమణమూర్తి, రాము, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ ఉద్యమ అవగాహన సదస్సులను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - సీతానగరం: జిల్లా కేంద్రంలో బుదవారం నుండి జరగనున్న ఏపీటీఎఫ్ ఉద్యమ అవగాహణ సదస్సులను విజయవంతం చేయాలని పార్వతీపురం మన్యంజిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ దుర్గారావు, నల్లా బాలకృష్ణలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ పెన్షనర్ల సంఘ భవనంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉద్యమ అధ్యయన తరగతులను ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పాకలపాటి రఘువర్మ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెన్నుపాటి మంజుల, కొప్పల భానుమూర్తి, ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు షేక్ జిలాని పాల్గొంటారని తెలిపారు.ఈ సదస్సులోఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉద్యమ చరిత్ర నిబంధనావళిని,ప్రస్తుత విద్యారంగ పరిస్థితులు-ఉపాధ్యాయుల కర్తవ్యం, "ఐక్య ఉద్యమాలలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పోషిస్తున్న పాత్ర" వంటి అంశాలలో కార్యకర్తలకు అవగాహన కల్పిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమ నిర్వహణకు స్వచ్ఛందంగా విరాళాలను సమకూర్చిన ఉపాధ్యాయులకు వారు అభినందనలు తెలిపారు.

వర్షం పడితే పాఠశాల ప్రాంగణం చెరువే...

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని అరిగి పాలెం గ్రామంలో గల ఎం.పి.యు.పి పాఠశాల ఆవరణ సోమవారం కురిసిన వర్షంతో జలమయమైంది. ఒక్కరోజు కురిసిన వర్షానికే పాఠశాల ఆవరణ పరిస్థితి ఇలా ఉంటే, తుఫానులు, వర్షాకాలంలో ఇక ఈ పాఠశాల ఆవరణ పరిస్థితి ఎలా ఉంటుందో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం విద్యార్థులకు వేసవి సెలవులు కావడంతో పెద్దగా ఇబ్బంది లేనప్పటికీ,పాఠశాల పని దినాలలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా నానా అవస్థలు పడుతున్నారు. ఇంత జరిగినా,ఈ విషయం పదే పదే పలు పత్రికల్లో ప్రచురింపబడిన,ఇటు నాయకులు అటు అధికారులు నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి విద్యనభ్యసించే విద్యార్థులకు అవసరమగు పాఠశాలకు పరిసరాలను కాపాడి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చూస్తారని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సమ్మర్ క్రాష్ ప్రోగ్రాం ప్రారంభం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండలంలోని త్రాగునీటి వనరుల (చేతి పంపులు) వేసవి మరమ్మత్తులు - నిర్వహణ కోసం సమ్మర్ క్రాష్ ప్రోగ్రాంను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నేటినుండి ప్రారంభమై 50 రోజుల పాటు మండల ప్రజా పరిషత్ గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో కొనసాగే ఈ కార్యక్రమం మండల పరిషత్ సాధారణ నిధులతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటి వనరులకు అవసరమైన మరమ్మత్తులు, నిర్వహణకు అవసరమయ్యే మెటీరియల్ కూడా మండల పరిషత్ సాధారణ నిధులతోనే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, నాయకులు గంగరాజు, సూరి అప్పారావు, పొట్నూరు నాయుడు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషుబాబు, పంచాయితీ విస్తరణాధికారి శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్య శాఖ సహాయ కార్యనిర్వాహక ఇంజనీరు సత్యకిషోర్ మరియు పలువురు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

గిరిజన ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం: గిరిజన ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్ కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రధానంగా రహదారుల నిర్మాణం, త్రాగునీరు, విద్యుత్, స్వయం ఉపాధి కోసం రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు కొండగొర్రి చిన్నారావు, పల్ల సురేష్, సాలూరు, కురుపాం, పార్వతీపురం మండలాల గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గల వెలుగు కార్యాలయంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగముగా భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వారి సౌజన్యముతో గ్రామీణ స్త్రీలకోసం నడుపబడుతున్న వస్త్రాల తయారీలో ఉద్యోగ ఆధారిత నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సోమవారం సందర్శించారు. ఈ సందర్భముగా కార్యాలయంలో నడుపబడుతున్న కేంద్రములో అందిస్తున్న శిక్షణ వివరములను, శిక్షణ పొందుతున్న గ్రామీణ స్త్రీల మనోగతాన్ని అడిగి తెలుసుకున్నారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వారి సౌజన్యముతో సరఫరా కాబడిన వస్త్రాల తయారీలో ఉపయోగపడే కిట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, నాయకులు గంగరాజు, సూరి అప్పారావు, పొట్నూరు నాయుడు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషుబాబు, పంచాయితీ విస్తరణాధికారి శ్రీనివాసరావు, పలువురు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు 2,100 మందితో బందోబస్తు

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : నూతనంగా నిర్మించ నున్న గ్రీన్‌ఫీల్డ్ విమాన శ్రయ నిర్మాణ పనుల శంకు స్థాపనకు ఈ నెల 3న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్నందున సుమారు 2,100మందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ ఎం. దీపిక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి భద్రత దృష్ట్యా అన్ని భద్రతా చర్యలు చేపట్టామని, బందోబస్తును వివిధ కేటగిరిలుగా విభజించి, భద్రత ఏర్పాట్లు చేసామని, ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారిని బాధ్యులుగా నియ మించామన్నారు. ముఖ్యమంత్రి బందోబస్తు నిమిత్తం విజయనగరం జిల్లాతో పాటు పార్వతీపురం మన్యం, ఎ.ఎస్.ఆర్, అనకాపల్లి జిల్లాకు చెందిన అధికారులు, సిబ్బందిని వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. హెలి ప్యాడ్, పార్కింగు, కాన్వాయ్, సభాస్థలం, సి.ఎం.ఆర్. ఎక్స్పో, శిలా ఫలాకాల వద్ద బందోబస్తు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులు గురించి ఇప్పటికే సంపూర్ణ అవగాహన కల్పించి, దిశా నిర్దేశం చేసామన్నారు. అంతేకాకుండా వాహనాల రాకపోకలకు ఎటువంటి విఘాతం ఏర్పడకుండా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టేందుకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనే ముఖ్య వ్యక్తుల వాహనాలకు, కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసే ప్రజల వాహనాలకు వేరు వేరుగా పార్కింగు చేసు కొనే విధంగా పార్కింగు స్థలాలు ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ముందస్తుగా అన్ని భద్రతా చర్యలు చేపట్టామని, బందోబస్తు నిమిత్తం ముగ్గురు అదనపు ఎస్పీలు, 9 మంది డిఎస్పీలు, 48 మంది ఇన్స్పెక్టర్లు,ఆర్.ఐలు, 136మంది ఎస్సైలు, ఆర్.ఎస్.ఐలు, 467 మంది ఎఎస్ఐ,హెచ్సీలు, 692మంది కానిస్టేబుళ్ళు, 182 మంది మహిళా పోలీసులు, 211 మంది హెూంగార్డులను, 93 మంది ఆర్మ్ రిజర్వు పోలీసులను, 134 మంది ఎస్టీఎఫ్ పోలీసులతో సుమారు 2,100 మందిని వినియోగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ దీపిక తెలిపారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ పలుసార్లు ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను సందర్శించి, భద్రతా ఏర్పాటుపై జిల్లా పోలీసు అధికారులతో సమీక్షించినట్లు తెలియజేశారు.

మజ్జిగ చలి వేంద్రాన్ని ప్రారంభించిన ప్రగతి వాకర్స్ క్లబ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రగతి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు దారపు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం పూల్ బాగ్ కోలనీ మెయిన్ రోడ్ లో ముఖ్యఅతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కర్రోతు సత్యం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో దాహార్తిని తీర్చడం ఎంతైనా అవసరం ఉందని, చలి వేంద్రాలు పెట్టడంలో డిస్ట్రిక్ట్ 102 పరిధిలో వాకర్స్ క్లబ్బులు ముందంజలో ఉండటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఎర్రి నాయుడు, క్యాబినెట్ సెక్రటరీ త్యాడ చిరంజీవి రావు,క్యాబినెట్ కోశాధికారి కె.వి రమణ మూర్తి, వాకర్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఎస్.ఎస్.ఎస్. ఎస్. రాజు,అంజనీ పుత్ర వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు), ప్రగతి వాకర్స్ క్లబ్ కార్యదర్శి నీలాపు అప్పలరాజు రెడ్డి, క్లబ్ కోశాధికారి సూరంపల్లి కోటేశ్వరరావు మరియు క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

హాస్పటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం

విశాలాంధ్ర - చీపురుపల్లి : హాస్పటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో పాల్గొన్నలి లివిజయనగరం పార్లమెంట్ సభ్యులు !బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు సోమ వారం చీపురుపల్లి ప్రభుత్వ హాస్పటల్‌లిలో జరిగిన లిహాస్పటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో లివిజయ నగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) చీపురుపల్లి %వీరా% ప్రతినిధి ఇప్పిలి అనంతం,%ళ్లాజ% ప్రతినిధి వలిరెడ్డి శ్రీనువాస నాయుడు హాస్పటల్ అభివృద్ధి సలహా మండలి సభ్యులు కింతలి మధు, ఎంపీటీసీలు గెరిడ రామదాసు,ముల్లు పైడిరాజు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారులి

తెర్లాంలో భారీ వర్షం

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో సోమ వారం ఉదయం 9:30 గంటల నుంచి 12:00 గంటల వరకు కురిసిన వర్షానికి ఎక్కడికక్కడ రైతు పొలాల్లో నిలిచిన నీరు. ఒక్కసారిగా వాతావరణం చల్లగా అవ్వడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మే నెల మొదటి రోజున దట్టమైన వర్షం పడటంతో వడదెబ్బ దాటి నుంచి తప్పించి చల్లని వాతావరణంకు కనిపించింది అనీ, ఇంత పెద్ద వర్షం పడడం తో రైతు కరీస్ పంటలకు ఎంతో ఊరటనిచ్చింది అనీ రైతులు అంటున్నారు.

21వ డివిజన్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : 21వ డివిజన్‌లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరిస్తూనే ముఖ్యమంత్రిగా మరోసారి జగన్మోహన్ రెడ్డికి ఆశీస్సులు అందించాలని కోరారు. స్థానిక సమస్యలను వెనువెంటనే పరిష్కరించారు. పారిశు ధ్య మెరుగుదలకు చొరవ చూపాలని సిబ్బందికి గద్దించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమ పాలన సాగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఏదో ఒక పథకాన్ని అందిస్తూ మహిళల ఆర్థిక స్వావలంబనకు సహాయకారిగా నిలుస్తున్నారన్నారు. ఒకటో తేదీ కల్లా పింఛన్లు, ఇంటి వద్దకే రేషన్ సరుకులు, అమ్మ ఒడి, చేయూత, ఆసరా,సున్నా వడ్డీ వంటి అనేక సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే అందిస్తూ అవినీతి రహిత పాలనను సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కనకాల నాగవల్లి, 20వ డివిజన్ కార్పొరేటర్ కంటూభుక్త తవిటి రాజు, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, జోనలించార్జ్ కాళ్ల సూరిబాబు, డివిజన్ ఇంచార్జ్ కనకల గిరి తదితరులు పాల్గొన్నారు.

స్పందన వినతులు త్వరితగతిన పరిష్కారం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : స్పందన కార్యక్రమం ద్వారా ప్రజలనుండి వచ్చిన వినతులను పెండింగు లో ఉంచకుండా సత్వరమే పరిష్కారంచూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్య క్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావులు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.స్పందనకార్యక్రమంలో 40 అర్జీలు అందాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో పనులను కల్పించాలని విజ్ఞప్తి చేసిన వారికి తక్షణమే పనులు ఇవ్వాలని ఆయన ఆదేశించారు.ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా పశు సంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా ఇంఛార్జి విద్యా శాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. రఘురాం తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిశీల మార్గం చూపిన మహనీయులు పీవీజీ

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ ప్రజలకి ప్రగతిశీల మార్గాన్ని అందించిన మహనీయుడు స్వర్గీయ పి.వి.జి.రాజని మాజీ ఎంపీ డి. వి.జి.శంకర్రావు అన్నారు. డాక్టర్ పి.వి.జి.రాజు కళా వేదిక ఆధ్వర్యంలో సోమవారం గురజాడ పబ్లిక్ స్కూల్ ల్లో జరిగి పి.వి.జి.శత జయంతి ఉత్సవాలను ఆయన పంపించారు. ముందుగా పి.వి.జి.చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు పార్లమెంట్ సభ్యుడుగా, 5 పర్యాయాలు శాసనసభ సభ్యుడిగా దేశానికి రాష్టానికి అద్భుతమైన సేవలను అందించారని కొనియాడారు విలువలు కలిగిన సమాజం కోసం అలుపెరుగని పోరాటం పి.వి.జి చేసారని రాజా సాహెబ్ ఆఫ్ విజయనగరం గా మహెూన్నత వ్యక్తి గా విశిష్టతను ప్రజల ముందుకు తెచ్చిన గొప్ప రాజర్షి పి.వి.జి.అని నేటి తరం ప్రజలు పి.వి.జి.జీవితం ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షుడు కె.ఆర్.డి.ప్రసాద్,నీటి పారుదల శాఖ విశ్రాంత జిల్లా అధికారి ఎమ్.వి.ఎస్.వెంకట్రావు, సంస్థ ప్రతినిధులు భాను రాజా, కార్యదర్శి కొత్త సునీల్, పి.ప్రభాకరరావు, జె.రామచంద్ర రాజు,బి.ఏ.రావు,దవడ కొండబాబు, ప్రముఖ గాయకులు, మజ్జి దేవిప్రసాద్, జానకిరామ్, ఆదాడ మోహన్, డాక్టర్ పి.వి.రమణ,బుంగ బాను మూర్తి, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘ అధ్యక్షుడు జంగం జోషి, గెద్ద చిరంజీవి, మమ్ముల తిరుపతి రావు, కందాల సాయిబాబా, జయారాజ్, బసవమూర్తి, శివ, అనీల్, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

విజయనగరం క్రైమ్ : విద్యావేత్త, రాజసాహెబ్ డాక్టర్ పీవీజీ రాజు జయంతి సోమవారం ప్రసాదుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాసన్నపేట నవాబు పేట జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీజి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు మాట్లాడుతూ స్వర్గీయ పివిజి రాజు తన సొంత ఆస్తులు విద్యాభివృద్ధి కోసం వెచ్చించిన మహనీయుడని కొనియాడారు. ప్రజా ప్రతినిధిగా పివిజి జిల్లా అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రసాదుల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టీడీపీ అర్బన్ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మి వర ప్రసాద్, నగర కార్యదర్శి అల్తీ బంగారు బాబు, విజయనగరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గంటా రవి, టీడీపీ నాయకులు రౌతు నరసింహ మూర్తి, బుచ్చి నాగరాజు, బెపల గంగ రాజు, సురేష్, పూసర్ల లక్ష్మి, సాగి సాయిరాజు, తేజతో పాటు పీవీజీ అభిమానులు, స్థానికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

శాస్త్రోక్తంగా పంచగ వ్యాధివాసం

విశాలాంధ్ర - సీతంపేట : సీతంపేటలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ విగ్రహ ప్రతిష్ట, మహాసంప్రోక్షణ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 3వ రోజు సోమవారం శాస్త్రోక్తంగా పంచగవ్యాధివాసం నిర్వహించారు. మే 4న మహాసంప్రోక్షణ, శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఉపద్రష్ట, టీటీడీవైఖానస, ఆగమ సలహాదారు శ్రీ మోహనరంగాచార్యులు మాట్లాడుతూ సోమవారం ఉదయం బింబశుద్ధి కోసం పంచగవ్యాధి వాసం నిర్వహించినట్టు తెలిపారు. ముడిశిలను శిల్పులు చాకచక్యంగా స్వామి, అమ్మవార్ల విగ్రహాలుగా మలుస్తారని, ఈ క్రమంలో సుత్తి, ఉలి దెబ్బలకు వేదనకు గురయ్యే విగ్రహాలకు ఉపశమనం కలిగించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంకణ భట్టార్ శ్రీ శేషాచార్యులు, డెప్యూటీ ఈవోలు గుణభూషణ్ రెడ్డి, వెంకటయ్య, శివప్రసాద్, ఈఈ శ్రీ సుధాకర్, ఏఈఓ రమేష్, డెప్యూటీ ఈఈ లుశ్రీ ఆనందరావు, శ్రీ నాగరాజు, జే ఈ రవికుమార్, సూపరింటెండెంట్ శ్రీ వెంకటరమణ. శ్రీ శర్మ, సేవకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

అల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ నార్త్ జోన్ ఎన్నిక ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - బెలగాం : గత నెల 26వ తేదీన జరిగిన ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ నార్త్ జోన్ కు ఎన్నికలను నిర్వహించారు. ఎపిఓ/లీగల్ ఆర్పీ వికె భర్తీ సోమవారం ఎన్నికల ఫలితాలను విడుదల చేశారు. ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ నార్త్ జోన్ అధ్యక్షునిగా ప్రేమ్ సింగ్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఆర్.డి మీనా, కార్యదర్శిగా అశోక్ కుమార్, అదనపు కార్యదర్శిగా పదమ్ సింగ్, కోశాధికారిగా కోమల్ గౌతమ్ లు ఎన్నికయినట్లు అధికార పూర్వకంగా జిఓ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ భువనేశ్వర్ జోన్ ఉపాధ్యక్షులు గంధారపు శ్రీనివాసరావు ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళా సాధికారికతకు ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మహిళా సాధికారికతకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. డీఆర్డీఏ ఆధ్వర్యంలో భారత్ డైనమిక్ లిమిటెడ్ సహకారంతో ఫ్యాషన్ టెక్నాలజీపై మహిళలకు మూడు నెలల పాటు ఉచిత ఉపాధి శిక్షణ అందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలను కోలగట్ల సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలని సూచించారు. అనంతరం రెండో బ్యాచ్ శిక్షణ అభ్యర్థులకు కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం ఎస్.అరుణ, టి.కృష్ణవేణి, శిక్షకురాలు పి.ప్రవల్లిక పాల్గొన్నారు.

భర్త తిట్టాడని భార్య ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర - బెలగాం : భర్త తిట్టాడని భార్య ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పార్వతీ పురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మలక్ష్మీపురం మండలం కొసగూడ గ్రామానికి చెందిన బిడ్డిక దారుల్లి వ్యవసాయ కూలీగా పని చేస్తుంది. పెళ్లయి 22సం.లయ్యింది. ఇద్దరు పిల్లలు. భర్త మల్లేశ్వరరావు ఆదివారం సాయంత్రం వర్షం వస్తుందని వంట చేయకుండా ఎక్కడెక్కడో తిరుగుతున్నావని తిట్టడంతో మనస్తాపం చెంది రాత్రి 7.30 గంటల సమయంలో కోపంతో చేతికి ఉన్న నాలుగు గాజులు చితక్కొట్టి మింగింది. గమనించిన భర్త మల్లేశ్వరరావు చూసి గుమలక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

వేసవి షటిల్ బ్యాడ్మింటన్ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : వేసవి షటిల్ బాడ్మింటన్ క్రీడా శిక్షణ శిబిరం-2023 ను సద్వినియోగం చేసు కోవాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు విద్యా ర్థులకు పిలుపునిచ్చారు. ఎస్.కోట - ధర్మవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేసవి షటిల్ బ్యాడ్మింటన్ శిబిరాన్ని జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ రఘురాజు ప్రారంభించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కోవిడ్ మనల్ని ప్రకృతి నుంచి దూరం చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు పరిస్థితి కుదుటపడి ఇంత మంచి వాతావరణంలో క్రీడా శిక్షణ శిబిరాలను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇష్టమైన క్రీడాంశంలో నైపుణ్యం మెరుగుపర్చుకోవడానికి వేసవి సెలవులు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యురాలు ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, స్థానిక ఎం.పి.టి.సి కనకమహలక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ, మాజీ సర్పంచులు రమణ, బుజ్జి, వెంకటరావు, మండా జోగారావు మాస్టారు, సీనియర్ న్యాయవాది మండా కామెశ్వరరావు, తానవరపు గోవింద, కాపుగంటి శ్రీరామమూర్తి, పోరాపు వెంకట్రావు, అల్లాడ భద్రం, దోకుల నాయుడు, కిట్టు, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీపై నీలి నీడలు..పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

కలెక్టరేట్ స్పందనలో ఫిర్యాదు చేసిన టీడీపీ

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : పేదవారి సంజీవినిగా చెప్పుకొనే ఆరోగ్యశ్రీ పథకంపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయని, ఈ పథకానికి చెల్లించాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఈనెల 1 నుంచి ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ పథకాన్ని నిలిపివేస్తామని ప్రకటించాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఐవీపీ రాజు, నగరపాలక సంస్థ అధ్యక్షుడు ప్రసాదుల వరప్రసాద్ అన్నారు. పేదవారి ఆరోగ్యానికి భరోసా కల్పించే ఆరోగ్యశ్రీ పథకాన్ని సజీవంగా కొనసాగించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో విజయనగరం టీడీపీ నియోజకవర్గ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం సుమారు రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి ఆరోగ్యశ్రీ పథకాన్ని బతికించి నిరుపేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్రోతు వెంకట నర్సింగ్‌రావు, కనకల మురళి, ఆల్తి బంగారు నాయుడు గంటా పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వేసవి బాక్సింగ్ శిక్షణ శిబిరాలు ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఎస్ఎస్ఏపి ఆధ్వర్యంలో సోమవారం బిపిఎంహై స్కూల్‌లో ఉచిత వేసవి బాక్సింగ్ శిక్షణ శిబిరాలు ప్రారంభం కాగా దీనిలో ముఖ్యఅతిథిగా బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డోలా మన్మథ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశాలాక్ష్మి , వార్డ్ కార్పొరేటర్ అయినటువంటి కంటుబుక్త తవిటి రాజు మాట్లాడుతూ బాక్సింగ్ శిక్షణ శిబిరాలుకి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా నేను అందించడానికి సిద్ధంగా ఉన్నానని అంటూ పిల్లలని కొనియాడారు. అలాగే బాక్సింగ్ గురువులు రామకృష్ణ గారు సారిక రమణగారు, శంకర్రావు, ఎర్రంశెట్టి సతీష్ గారు, రాజుగారు, యూత్ లీడర్ మద్దిల నారాయణ గారు, విద్యా విభాగం బాలాజీ గారు ,భాస్కర్ రావు గారు లక్ష్మణరావు, గౌరీ, సంతోష్, మహేష్, లక్కీ, అప్పారావు, ఢిల్లీ ,తదితరులు పాల్గొన్నారు

లైజాల్ ద్రావణం సేవించిన వ్యక్తికి అస్వస్థత

విశాలాంధ్ర - బెలగాం : భార్యను భయపెట్టడానికి లైజాల్ ద్రావణం త్రాగటంతో వ్యక్తి అస్వస్థతకు గురైన సంఘటన చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వీరఘట్టం మండలం నర్సిపురం గ్రామానికి చెందిన తాపీమేస్త్రీ గోళ్ల పున్నయ్యకు తాగుడు అలవాటు ఉంది. అతని భార్య రమ్య తాగుడు మానమని ఒత్తిడి చేయడంతో ఆదివారం సాయంత్రం 4.గంటల సమయంలో మానమని ఒత్తిడి చేయడంతో భార్యను భయపెట్టడానికి ఇంట్లో ఉన్న లైజాల్ ద్రావణం సేవించాడు. సేవించిన బాటిల్ ను భార్యపై విసిరి వేసి అస్వస్థతకు గురయ్యాడు. విషయాన్ని ఆమె తన తండ్రికి తెలియపర్చగా అతను వెంటనే వీరఘట్టం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, సంతగయిరమ్మపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రధానోపాధ్యాయుడు కె.బంగారు నాయుడు అధ్యక్షతన ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి పి. సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెచ్.ఎం పాఠశాల ప్రగతిని వివరిస్తూ ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలను పిల్లలకు అందేలా చేస్తూ, నిరంతరం పిల్లల అభ్యాసన స్థాయి పెరుగుదలకు ఉపాధ్యాయులు అందరం కృషి చేస్తున్నామని, నాడు నేడు ద్వారా పిల్లలకు అన్ని మౌలిక వసతులు కల్పించామని, ఈ సంవత్సరం దక్షిణ భారత హిందీ మహాసభ ద్వారా 12 మంది పిల్లలు, ప్రాథమిక పరీక్ష ఉత్తీర్ణులయ్యారని తల్లిదండ్రులు మాపై నమ్మకం , సహకారం తో ఈరోజు పిల్లల సంఖ్యా పరంగా పెరిగారని తెలిపారు. మండల విద్యాధికారిని సర్పంచ్ గోగాడ కళావతి, ఎంపీటీసీ కె.శ్రీదేవి, పాఠశాల చైర్మన్ జె.రాము, ఉపాధ్యాయులు, యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఉయ్ లవ్ రీడింగ్ పుస్తకాలు 8వ తరగతి పూర్తి అయిన పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లి దండ్రులు, పాఠశాల కమిటీ కో ఆప్షన్ సభ్యులు జి.రవి రాఘవ, జి.ఈశ్వర రావు, గ్రామ పెద్దలు జి.రామకృష్ణ, జి.అప్పల సత్యం, సి.హెచ్.దేముడు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎం.కొండలరావు, జి. సూరిబాబు, టి.అప్పారావు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ పైడితల్లమ్మ తొలేళ్ళ ఉత్సవం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని జగ్గయ్యపేట గ్రామదేవత శ్రీపైడితల్లమ్మ అమ్మవారి పండగ మహెూత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అమ్మవారి తొలేళ్ళ ఉత్సవం వైభవంగా జరిగింది.గ్రామ సర్పంచ్ వంటాకు రాములమ్మ గ్రామ పెద్దల సారథ్యంలో సోమవారం తొలేళ్ళ ఉత్సవం వైభవంగా నిర్వహించగా మంగళవారం నాడు అమ్మవారి అనుపమ హెూత్సవం అట్టహాసంగా జరిపేందుకు సన్నాహాలు పూర్తిచేశారు. గ్రామంలోనుంచి అమ్మవారి గుడి వరకు డప్పు వాయిద్యాలతో, నేల డాన్సులతో, అమ్మవారి ఘటాలతో వందలాదిమంది భక్తులతో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అలాగే ఈ పండగ మహెూత్సవాన్ని పురష్కరించుకొని మంగళవారం రాత్రికి రేలారే రేలా నృత్యప్రదర్శనలతో పాటు డాన్స్ బేబీ డాన్స్ నృత్యప్రదర్శనలు అందరినీ విశేషంగా అలరించనున్నాయి.

మేడే స్ఫూర్తి తో కార్మిక హక్కుల రక్షణకై పోరాటాలు ఉధృతం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మేడే స్ఫూర్తి తో కార్మిక హక్కుల రక్షణకై పోరాటాలు ఉధృతం చేస్తామని సీఐటీయూ నేతలు పిలుపు నిచ్చారు. సోమవారం నగరంలో కార్మిక ప్రదర్శన అనతరం కోట వద్ద జరిగిన బహిరంగసభలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సురేష్, సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి మోదీ అధికారంలోకి వచ్చాక 40 కార్మిక చట్టాలను 4 కొడ్లుగా మార్చి కార్మిక హక్కులు హరిస్తు న్నాడని, ఎంద రో ప్రాణత్యాగం తో సాధించుకున్న 8 గంటల పని దినం నేడు బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్, రాజస్థాన్, రాష్ట్రాల్లో 12 గంటల పని దినం గా మారుస్తూ జీవోలు తీసుకురావడం అన్యాయమన్నారు. అలాగే ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ చేస్తూ ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారని. దేశం లో వేలాది పరిశ్రమలు మూత పడి కోట్లాది మంది ఉద్యోగాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. సీఐటీయూ నగర కార్యదర్శి బి.రమణ అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో సీఐటీయూ నగర అధ్యక్షుడు. జగన్ మోహన్, సీఐటీయూ జిల్లా నాయకులు భగవాన్, ఐద్వా జిల్లా అధ్యక్షులు పి. రమణమ్మ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్ పట్నాయక్, జనవిజ్ఞాన వేదిక సమతా జిల్లా కన్వీనర్ జీ. నిర్మల, పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు వి. రామచంద్ర రావు, గురు మూర్తి, యూనియన్‌అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

విజయనగరంటౌన్ : కార్మికుల దినోత్సవ సందర్భంగా ఇందిరా ప్రియదర్శిని వాకర్స్ క్లబ్ అధ్యక్షులు గండికోట శాంతి 43వ డివిజన్లో గల పారిశుద్ధ్య కార్మికులను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు కరోనా కష్టకాలం నందు వారు చేసిన సేవలను కొనియాడుతూ అలాగే ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర సందర్భంగా వారు చేసినటువంటి కృషికి అభినందిస్తూ సోమవారం కార్మిక దినోత్సవ సందర్భంగా వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బుద్ధరాజు సీతాదేవి జ్యోతి మహాలక్ష్మి తదితరులు తదితరులు పాల్గొన్నారు

వేపాడ : మండలంలో మేడే దినోత్సవ వేడుకలు పండగ వాతావరణంలో జరిగాయి. మండలంలోని సోంపురం క్వారీ, బొద్దాం, వల్లంపూడి,ఆటో కూడలిలో మండల కేంద్రంలో మేడే ను పురస్కరించుకుని సీఐటీయూ జండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు చల్లా జగన్ మాట్లాడుతూ తరతరాలుగా శ్రమ దోపిడీకి, అణిచివేతకు, గురవుతూ 8 గంటల పని దినాలు కోసం 1886 అమెరికాలో, షికాగో నగరంలో మే1న కార్మికులు పెద్ద ఎత్తున నిరసనల కార్యక్రమం చేపట్టా రన్నారు. 4 రోజులు ఆ పోరాటం తీవ్రమై లక్షలాది మంది పోగయ్యారని, పోలీసులు ఆ నిరసనల కార్యక్రమంపై ఉక్కు పాదం మోపి కాల్పులు జరిపారన్నారు. ఆ కాల్పులలో వేలాది మంది కార్మికులు తమ ప్రాణాలు కోల్పోయారని. ఆ రక్త తర్పనాలతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు అనేక చోట్ల నిరసనలు చేపట్టి ఉద్యమం ఉధృతం చేశారని, నాటి కార్మికుల ప్రాణత్యాగాల వలన కార్మికుల డిమాండ్లు అయిన 8గంటల పని దినాలు, మెరుగైన వేతనాలు, సురక్షితమైన పని ప్రదేశాలు, వంటి అనేక డిమాండ్లను సాదించుకో గలిగామన్నారు. ఈ కార్యక్రమంలో లంకి వెంకటరమణ, చంద్రయ్య, అప్పలనాయుడు, శ్రీను, ఆటో యూనియన్ నాయకులు గోవిందా, శంకర్, వేపాడ ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : మండలంలోని వెంకటరమణపేట, ఎస్.కోట పంచాయతీ వద్ద పారిశుద్ధ్య కార్మికులు, ఎస్.కోట దేవి జంక్షన్ వద్ద బొడ్డవర, కాశీపట్నం, పీకే పల్లి ఆటో యూనియన్ల వద్ద కార్మికులతో కలిసి సీఐటీయూ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ ఎర్ర జెండాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల పోరాట దీక్ష దినం మేడే అని గుర్తు చేశారు. కార్మికులంతా ఎర్రజెండా వర్థిల్లాలి, ప్రపంచ కార్మికులారా ఐక్యంగా ఉండాలి, మేడే వర్థిల్లాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి, రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు నమోదు చేయాలి, స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ ఆపాలి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీచేయాలని కోరారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ ఎక్కువ కేటాయించాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఏడాదిలో 200 రోజులు పని దినాలు ఇవ్వాలని, ఉపాధి హామీ పనులు ఒక్క పూటే పెట్టాలి, కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలి కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి, ఉద్యోగానికి భద్రత కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెలికాని ముత్యాలు, ఆటో వర్కర్స్యూనియన్ జిల్లాక మిటీ సభ్యులు ఎర్ర ప్రగడ భాస్కర్ రావు, తోకల భాస్కరరావు, క్వారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గోకాడ శ్రీను, ఎస్. రామసత్యం, జీ.కృష్ణ, బి.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఈరోజు శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న నడక మైదానంలో వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాష్టారు కార్మిక దినోత్సవం ఎలా సంభవించింది,పోరాడి పనికాలం ఎనిమిది గంటలు అమలైన రోజని, హక్కులకోసం పోరాడిన శ్రమజీవుల విజయగీతికే కార్మిక దినోత్సవమని దానియొక్క విశిష్టత సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు,క్లబ్ కోశాధికారి గోవిందరావు, ఉపాధ్యక్షుడు వై.నల మారాజు, క్లబ్ సీనియర్ సభ్యులు వల్లూరి శ్రీనివాసరావు, తాడ్డి ఆదినారాయణ, పైడియ్య తదితరులు పాల్గొన్నారు.